శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 28,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 10218 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.619టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి400, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.845మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండండి

## - జేసి మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభతవార్త** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేది వరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల పై గురువారం రాత్రి కందుకూర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు తదితరులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేది వరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే షెల్టర్స్ గుర్తించి మరమ్మత్తులు అవసరమైతే వెంటనే చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరికి సెలవులు మంజూరు చేయబడవని, జిల్లా అధికారులు తమ సిబ్బందికి కూడా సెలవులు మంజురుచేయవద్దని ఆయన అన్నారు.

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త జేసీ ఎం. వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభాతవార్త** మహాత్మా జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం స్థానక మినీ బైపాస్ రోడ్డు లోని జ్యోతి రావు పూలే విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని, కుల వివక్షత నిర్మూలనకై పోరాడిన వ్యక్తి అని అన్నారు. సామాజిక ఉద్యమ కారాడున్నారు. దేశంలో బాలికల కోసం తోలి పాఠశాలను నిర్మించారన్నారు. ఆనాటి సంఘీక దురాచారాలను వ్యతిరేకించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పాటు పొడిగింపు

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభాతవార్త** జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు నవంబర్ 30తో ముగుస్తున్న నేపథ్యంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెల లు పాటు డిసెంబర్ 01, 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచే యుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.

## మా భూములను మాకే ఉంచండి



**వింజమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న మా భూములు మాకే ఉంచండి అంటూ జీబీకేఆర్ ఎస్టీ కాలనీ వాసులు శనివారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు వద్ద తమ బాధను వ్యక్తం చేశారు. వింజమూరు మండలం కేంద్రంకు సమీపంలో ఉన్న జీవీకేఆర్ ఎస్టీ కాలనీ సమీపంలో సుమారు 94 ఎకరాలు ప్రభుత్వ భూమిని నుడాకు కేటాయింపుకు రెవెన్యూ అధికారులు నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆ భూములను పరిశీలించారు. ఈ క్రమంలో భూములు సాగు చేస్తున్న ఎస్టీ కాలనీ వాసులు తాము కొన్ని దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నామని ఈ భూములను నుడాకి ఇవ్వడం బాధాకరమన్నారు. అప్పట్లో అధికారులు మా యొక్క అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని. 2010 మాకు తెలియకుండానే మా భూములను ప్రభుత్వపరం చేశారన్నారు. విషయం తెలుసుకొని తాము అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు విన్నవించుకున్నామన్నారు. మీకు ఎలాంటి భయం లేదని హామీ ఇచ్చారే తప్ప న్యాయం చేయలేదన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పేదల పక్షాన తాను ఎప్పటికి అండగా ఉంటానని గతంలో ప్రభుత్వం ఈ భూమిని ప్రభుత్వ భూమిగా స్వాధీనం చేసుకోవడంతో ప్రస్తుతం ప్రభుత్వ సూచనల ఆదేశాల మేరకు నుడా వారికి భూముల వివరాలను స్థానిక రెవెన్యూ అధికారులు అందించడం జరిగిందన్నారు. మరోసారి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌తో రికార్డులను పరిశీలించి న్యాయం చేయదగిన విషయం అయితే తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అర్హులైనప్రతి ఒక్కరికి భూ కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. కావలి సబ్ కలెక్టర్ సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ హమీద్, ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, సొసైటీ తాజా మాజీ చైర్మన్లు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, జూపల్లి రాజారావు, నాయకులు వెంగప్ప నాయుడు, చంద్రబాబు, బిజ్జం కృష్ణారెడ్డి, బోలినేని రామారావులు ఉన్నారు.

# సైదాపురంను తిరుపతి జిల్లాలో విలీనంపై అసంతృప్తి

**సైదాపురం, నవంబర్ 28, ప్రభాత వార్త** నెల్లూ రు జిల్లాలో ఉన్న సైదాపురం మండలాన్ని తిరు పతి జిల్లాలో విలీనం చేయనుం డడం పట్ల మం డల ప్రజలు తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. తమసైదాపురం మండ లాన్ని నెల్లూరు జిల్లాలనే ఉంచాలని ప్రజ లు ప్రభుత్వాన్ని కోరు తున్నారు. దూరభారాల విషయంలో ప్రజలు ప్రభుత్వం నిర్ణయం పై తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా నెల్లూరు ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు అందులో ఉండంతో పాటు నెల్లూరు యాస, భాషతో అన్ని రకాలుగా ప్రత్యేక అను బం ధం ఏర్పడడంతో ఇప్పుడు విడదీయడం సబబు కా దని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా కంటే తిరుపతి జిల్లా దూరంగా ఉండడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడతామని తెలియజేస్తున్నారు.

### నెల్లూరుతో ప్రత్యేక అనుబంధం:

**కందాటి దయాక ర్‌రెడ్డి,**



కందాటి దయాక ర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు, చాగణం నెల్లూరు జిల్లాతో తమ మండలానికి ప్రత్యేక అనుబంధం ఉందని విద్య,వైద్యంతో పాటు అన్నింటికి అనుకూలం గాఉండటంతో ప్రభుత్వం సైదా పురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలి.

### నెల్లూరుజిల్లాలోనే సైదాపురంను కొనసాగించాలి :

**నలమారు వెంటేశ్వర్లు రెడ్డి,**



నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ నాయ కులు, గులించర్ల సైదాపురం మండలాన్ని తిరుపతిజిల్లా లో విలీనం చేయకుండా నెల్లూరు జిల్లాలో కొనసాగించాలి. నెల్లూరు అన్నింటికి అనుకూలంగా ఉంటుంది. అలాంటిది తిరుపతిజిల్లాలో సైదాపురం విలీనంచేస్తే సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారు.

# పక్కదారిన టీహెచ్ఆర్- తూతూ మంత్రంగా తనిఖీలు

## కోవూరు ప్రాజెక్టులో ఇదీ సంగతి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించాల్సిన పలు అంగన్‌వాడీ కేంద్రాలు ఆశించిన మేర ఫలితాలు ఇవ్వలేకున్నాయి. ఫలితంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చిన్నారులతో పాటు గర్భవతులు, బాలింతల్లో పౌష్టికాహార శాతాన్ని ఘననీయంగా పెంచేలా అందిస్తున్న టీహెచ్ఆర్ పక్కదారిన పయనిస్తున్నాయి. వాస్తవంగా వీటిని గర్భవతులు, బాలింతలకు క్రమం తప్పకుండా అందిచాల్సి ఉంది. ఈ టీహెచ్ఆర్‌లో బలవర్ధకమైన పౌష్టికాహారాలైన బెల్లం, కర్జూరం, అటుకులు, రాగి పిండి, కందిపప్పు, గుడ్లు, పాలు, తదితర పౌష్టికాహార పాళ్లు కలిగిన వస్తువులను ప్రతి నెల అందజేస్తుంది. వాస్తవంగా గర్భవతులకు, బాలింతలకు ఫేస్ యాప్ ద్వారా వీటిని అందించాల్సి ఉండగా.. ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు రిజిస్టర్‌లో నమోదు చేసి వారికి అందజేస్తున్నారు.

**- పక్కదారిన టీహెచ్ఆర్** వాస్తవంగా ఈ బలర్ధకమైన పౌష్టికాహారాన్ని గర్భవతులకు బాలింతలకు అందించాల్సి ఉంది. ఇందులో అధిక శాతం మంది కాన్పు ఇక్కడ చేసుకుని తర్వాత పుట్టింటికి గానీ వేరే సుదూర ప్రాంతాల వెళ్తున్నారు. వాస్తవంగా వీరికి ప్రతి నెల క్రమం తప్పకుండా అందించాల్సి ఉండగా.. పలు మండలాల్లో ఉన్న సూపర్‌వైజర్లు , అంగన్‌వాడీ కార్యకర్తలతో కుమ్మక్కై ఈ టీహెచ్ఆర్‌ను తమ ఇష్టానుసారంగా పక్కదారిన పయనింపజేస్తూ అక్రమాలకు తెరతీస్తున్నా సంబంధిత అధికారుల్లో ఇసుమంతైనా స్పందన లేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఐసీడీఎస్ సీడీపీవోలతో ప్రత్యేకసమావేశాలు ఏర్పాటు చేసి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని ఆదేశాలు ఇచ్చినా వాటిని తుంగలోతొక్కుతున్నారు తప్పపాటించిన దాఖలాలు లేవు.

**- తూతూ మంత్రంగా తనిఖీలు** వాస్తవంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్లు, సీడీపీవో ప్రాజెక్టు డైరెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు చేయాల్సి ఉంది. కానీ వీరు వస్తున్న సమాచారాన్ని ముందుగా తెలియజేయడంతో సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు రికార్డు నిర్వహణ పారదర్శకంగా నిర్వహించుకుంటున్నారు. వాస్తవంగా ఆకస్మిక తనిఖీలు చేపడితే అనేక విషయాలు, లోపాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపుతున్న దాఖలాలు లేవు. గతంలో కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేసిన సీడీపీవోలు గత ఐదేళ్లలో ఆశించిన మేర తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు. ఏదో తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారు. తప్ప పటిష్టంగా చేపట్టిన దాఖలాలు లేవు. ఇందుకు ప్రధాన కారణం సంబంధిత సూపర్‌వైజర్ల నుంచి ప్రతి నెల ఉన్నతాధికారులకు ముడుపులు పోతున్నాయనే ఆరోపణలు భారీస్థాయిలో వినవస్తున్నాయి. గత ఐదేళ్లలో ఈ వ్యవహారం యదేచ్ఛగా కొనసాగింది. కొత్తగా సీడీపీవో రావ డంతో ముడుపులకు బ్రేక్ పడింది. దీంతో సంబం ధిత ఉన్నతాధికారులు కూడా ముడుపులు రాక పలు ప్రాజెక్టు సీడీపీవోలపై ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఐసీడీఎస్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తే అనేక లోపాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష : కమీషనర్



**నెల్లూరు కార్పోరేషన్, నవంబర్ 28 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కమీషనర్ వైఓ నందన్ వుక్రవారం వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ప్లానింగ్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం నందు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లానింగ్ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం పనికిరాదని నిర్ధేవించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఐటిఎల్‌పి పాట్రన్స్ ఇంకా పూర్తి కాలేదని, సర్వేయర్ సాయంతో నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ప్లానింగ్ సిబ్బందికి నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు అసిస్టెంట్ సిటి ప్లానర్లు నిరంతరము పర్యవేక్షించాలని, అలాగే వారితో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్లను సూచించారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పరకాలపై లేవుట్ యజమానులు, భవనాల యజమానులకు అవగాహనకల్పించి,పథకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ సూచించారు. అలాగే కార్యదర్శుల పరిధిలో పరిష్కారం కాని సమస్యలను వారి సంబంధితపై అధికారి సహా యంతో వెంటనే పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటి ప్లానర్ రఘునా దరావు, అసిస్టెంట్ సిటి ప్లానర్లు వేణు, సతీష్, మురళి, ప్లానింగ్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ జామాయిల్ కర్ర లారీని పట్టుకున్న అధికారులు



**సీతారామపురం నవంబర్ 28 ప్రభాతవార్త** ప్రభుత్వ భూమిలో జామాయిల్ కర్రను అక్రమంగా లోడు చేసి తరలించేందుకు సిద్దంగా ఉన్న లారీనితహసిల్దారు షేక్.ఫజిహా ,ఎస్ఐ శివకృష్ణారెడ్డి శుక్రవారం పట్టుకున్నా రు. తహసిల్దారు తెలిపిన వివరాల మేరకు సీతారామపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 447లో ఉన్న మేత పోరం బోకు భూమిలోని జామాయిల్ కర్రను అక్రమంగా నరికి లారీతో తరలించేందుకు సిద్దంగా ఉందని గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఎస్ఐ శివకృష్ణారెడ్డితో కలిసి ఘటన స్థలాన్ని చేరుకోవగా అక్రమంగా లోడుతు సిద్దంగా ఉన్న లారీని అడ్డుకొని పట్టుకున్నామని అన్నారు. లారీని సీజ్ చేశామన్నారు.పూర్తివివరాలు విచారించి తెలుపుతామన్నారు.

## పాఠశాల బస్సులో భద్రతా ప్రమాణాలు పాటించాలి రవాణాశాఖాధికారిణి నాగలక్ష్మి



**కందుకూరు నవంబరు 28, ప్రభాతవార్త** పాఠశాల బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారిణి టి,వి.నాగలక్ష్మి నిర్వహకులుకు సూచించారు. శుకృవారం ఆమె కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె స్కూల్ మరియు కాలేజి బస్సుల కండిషన్‌ను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రహదారిపై ప్రమాదం సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. వెంటనే హాస్పిటల్‌లో చేర్చాలన్నారు. ఈ చికిత్స జరిపించే విధానాన్ని గోల్డెన్ అవర్ అంటారన్నారని తెలిపారు.మంచి ప్రదాత చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.విద్యార్థుల భద్రతే ముఖ్య లక్ష్యంగా బస్సులలో భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. బస్సులకు సంబంధించి ఫిట్నెస్, పర్మిట్ మరియు టాక్స్‌లు చెల్లుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆమె పాఠశాల కళాశాల యాజమాన్యాలకు సూచించారు. అదేవిధంగా బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏదేని సమయంలో ప్రమాదం సంభవించినప్పుడు బయటికి వెళ్ళడానికి వీలుగా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ మరియు కాలేజి యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు బస్సులలోఎక్కేటపుడు దిగేటపుడు ప్రయాణించేటపుడు జాగ్రర్తలు పాటించాలన్నారు.ప్రతి బస్సుకి వేగ నియంత్రణ పరికరం అమర్చాలని సూచించారు.గడిచిన ఈ నాలుగు నెలల కాలంలోనే దాదాపు 15 నుండి 20 వరకు యాక్సిడెంట్లు జరిగాయన్నారు. వీటిలో కేవలం హెల్మెట్ లేని ప్రయాణికులు అదికమన్నారు. ఇందులో పలువురు మృతిచెందిన విషయం ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ డ్రైవ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ ను తప్పకుండా ధరించి ప్రాణ రక్షణ పొందాలని సూచించారు.వేకువ జామున 3 నుండి 6 గంటల సమయం నందు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. కావున తగు జాగ్రర్తలు తీసుకోవాలన్నారు.

## 47వ డివిజన్‌లో శానిటేషన్‌పై పర్యటన

### ఎంహెచ్‌ఓ కనకాద్రితో కలసి కార్పోరేటర్ రామక్రిష్ణ సమగ్ర తనిఖీలు



**నెల్లూరు కార్పోరేషన్, నవంబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు నెల్లూరు సిటి 47వ డివిజన్ పరిధిలోని జండావీధి, గర్భివీధి ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామక్రిష్ణతో కలసి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ రామక్రిష్ణ మాట్లాడుతూ డివిజన్‌లో శానిటేషన్ పరిస్థితులు గణయీంగా మెరుగయ్యాని, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో డోర్‌టుడోర్ గార్బేజ్ కలెక్షన్‌తో పాటు డ్రైన్స్, ఫ్లోర్ పాయింట్స్ క్రమంగా శుభ్రం చేస్తూ క్లీన్ అండ్ గ్రీన్ దిశగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో మరణించిన వర్కర్స్, రిటైర్ వర్కర్స్ వల్ల అదనపు వర్కర్లు అత్యవసరమని విలైనంత త్వరగా కొత్త రిక్యూట్‌మెమ్‌చేపట్టాలని ఎంహెచ్‌ఓకు కారో్ప్రేటర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సిబ్బంది అదనపు వర్క్ నిర్వర్తించడంలో ఇబ్బందులు ఎదరవుతాయని కూడా తెలిపారు. జెండా వీధి వాటర్ ట్యాంకు ప్రాంగణంలో చెట్లు, పొదలు పెరిగి మురికిపేరుకుపోవడంతో కార్పోరేటర్ రామక్రిష్ణ స్వయంగా అక్కడికి చేరుకొని శానిటేషన్ సిబ్బంది ద్వారా పరిశుభ్రపరిచే పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ రెహమాన్, ఐటిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహంకాళి, సురేంద్ర, బిఎల్‌సి పిల్లాప్రసాద్, ఏ.శ్రీను, సుభాని, మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఉమ్మెనహిబేగం, జాకీర, మేస్త్రీవిజయ, వేఖర్, మోసిస్ శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

## పొగనారుమళ్లను పరిశీలించిన విజిలెన్స్



**వలేటివారిపాలెం నవంబరు 28, ప్రభాతవార్త** మండలంలో సాగవుతున్న పొగాకు నారుమళ్ళను శుకృవారం ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయకార్యాలయం విజిలెన్స్ అధికారి ఎమ్. సత్యశ్రీనివాస్ పరిశీలించారు. కూనిపాలెం, పోలినేనిపాలెంలలో పెంచుతున్న నారుమడులను తమ బృందంతో తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్స ర అనుభవాలను పొగాకు రైతులు పొగాకు అమ్ముకొనుటకు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది పంట కాలమునకు నారుమడి దశ నుండే పొగాకు బోర్డు పొగాకు పంట సాగును నియంత్రించాలన్నారు.పొగాకు నారుమడులు తమ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. గరిష్టంగా 5 ఎకరములకు రిజిస్ట్రేషన్ పొందవచ్చని తెలియచేసారు. ప్రతి నారుమడుల వద్ద నారుమడి యజమానులు వారియొక్క నారుమడి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి టీబీఎన్ఆర్ నంబర్, విత్తనం రకం, విత్తన మూలం, విత్తిన తేది విత్తిన విస్తీర్ణం వివరములతో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పొగాకు బోర్డు అనుమతిలేకుండా నారుపెంచితే పొగాకు బోర్డు చట్టపరచర్యలుంటాయన్నారు.అంతే కాకుండా ఎఫ్ సి రకం పొగనారును రిజిస్ట్రేషన్ లేని వ్యక్తులకు అమ్మరాదన్నారు.నారును రిజిస్టర్ కాబడిన నారుమడుల నుండే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలుకు సంబంధించి రశీదును పొందాలన్నారు. ఆ విధంగా పొందిన రశీదును ఫారం 2 కు (మొక్క ఫారం) జతపరచి సంబంధిత పొగాకు బోర్డు కార్యాలయములో దాఖలు పరచాలని చెప్పారు. ఎఫ్ సి వి రకం నారుమడి పెంపకం దారులు అందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించు కొనవలెననియు, లేని యెడల పొగాకు బోర్డు చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని తెలియచేశారు. ఈ కార్యక్రమములో విజిలెన్స్ బృందంతోపాటు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి బి. చంద్రశేఖర్,ఎస్ జి ఓ రాజగోపాల్‌తదితరులు ఉన్నారు.

## నేటి నుండి తుఫాన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొడవలూరు, నవంబర్ 28 ప్రభాతవార్త:** నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడి అది కాస్త దిట్వా నామకరణంతో ముందుకు దూసుకు వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లాఅధికారుల ఆదేశాల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు ఈదురు గాలులతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలో ప్రజలు,లోతట్టు కాలనీ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలతో పాటు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ద్విత్వా తుపాన్ నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సంగం నవంబర్ 28 ప్రభాతవార్త :** ద్విత్వా తుపాన్ నేపధ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దారు సోమ్లానాయక్ హెచ్చరించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు పెన్నా పరివాహక గ్రామల ప్రజలు అప్రమతంగా ఉండాలని అన్నారు. తహసిల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని



చెప్పారు. అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాన్ నేపధ్యంలో అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు తెలిపారు. సోమశిల నుండి పెన్నాకు భారీగా వరద నీరు విడుదలయ్యే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు ఎవ్వరు పెన్నానదివైపు వెళ్ళోద్దని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి అవసరం ఉన్నా.వెంటనే కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని అన్నారు.

## విద్యార్థులకు కన్స్యూమర్ రైట్స్‌పై అవగాహన

**మర్రిపాడు, నవంబరు28ప్రభాతవార్త:**



విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు , చెడు అలవాట్లకు , ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మర్రిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు కుదారి తిరుపాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంల కేంద్రమైన మర్రిపాడఉ కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోవిద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అమరసింహారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు తాగుడుకు దూరంగా ఉండాలని మంచిగా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం నెల్లూరు జిల్లా జనరల్ సెక్రటరీ ఎంఎన్ఎరావ్, మర్రిపాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య, కస్తూరీభాగాంధీ స్కూల్ ప్రిన్స్‌పాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు , వారి సిబ్బంది , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, వారి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**కొడవలూరు,నంబరు 28 ప్రభాత వార్త:**



మండలంలోని రేగడచిలిక పంచాయతీ రైతులకు ఎన్ ఎం ఎన్ ఎఫ్ కోవూరు పకృతి వ్యవసాయ ఎంప్టీ టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పకృతి వ్యవసాయం, నవధాన్యాలు, వివిధ రకాల పంటలు పై ఆదాయాలు, రాయితీల గురించి వివరించి తెలిపి రైతుల యొక్క నమూనా సేకరించారు. పంచాయతీ సర్పంచ్, సచివాలయం కార్యదర్శి, వి ఏ ఏ, వివో ఏ సంప్రదించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.కవిత రాణి, వై.రాంప్రసాద్, కె.శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## రాజధాని పేరుతో రెండు లక్షల 47 వేల కోట్లు అప్పు

**కొడవలూరు, నవంబర్ 28 ప్రభాతవార్త:**




మండలంలోని తలమంచి గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 కాలేజీలను మంజూరు చేసి తీసుకు రావడం వాటిలో ఐదు కాలేజీలు అడ్మిటేషన్ చేసుకుని, రెండు కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 10 కాలేజీలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే 18 నెలలు అవుతున్న ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ తద్వారా లబ్ధి పొందాలని దురుద్దేశంతో విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. రాజధాని పేరుతో రెండు లక్షల 47 వేల కోట్లు అప్పు తీసుకుని వారికి సంబంధించిన వారికి మాత్రమే పనులు కనిపిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు గాను ఒక పెన్షన్ తప్ప ఏ ఒక్కటి చేయలేదని ఆరోపించారు. తలమంచి గ్రామంలో ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరం గ్రామపంచాయతీ ప్రజలు స్వచ్ఛందంగా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాలి జ్యోతి, వైకాపా మండల అధ్యక్షులు చిమటా శేషగిరి, కోవూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపల్లి ఉదయ భాస్కర్, సునీల్, సుబ్బారెడ్డి, సుభాష్ రెడ్డి, వైస్ సర్పంచ్ ,తాటేకులదిన్నె సర్పంచ్ మారంరెడ్డి రంగారెడ్డి, పెమ్మారెడ్డి పాలెం సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన శ్రీచైతన్య డిగ్రీ కళాశాల

**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఒకటవ యూనిట్ ఆధ్వర్యంలో కావలి మండలం, అల్లిగుంటపాలెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపు ఐదు రోజుల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో వాలంటీర్లు శుక్రవారం రక్తదాన శిబిరాన్ని



నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 35యూనిట్లు రక్తాన్ని సేకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రారంభానికి విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ యువతరకు రక్తదానం అశవ్యకతను తెలియజేవారు. కళాశాల డైరెక్టర్ పాపిశెట్టి జానకిరామ్ మాట్లాడుతూ రక్తదానం అంటేనే ప్రాణదానం అని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సేవాభావంత మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెంగళరావు నగర్లో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం




**ఉదయగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్‌లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం సేవా పథకంలో భాగంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి, వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు గ్రామీణ పని అవగాహన కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం కింద ప్రత్యేక జాతీయ సేవా శిబిరంను జాతీయ సేవ పథక అధికారిణి అధికారులు డాక్టర్ ఎన్. సునీత, పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోధన బోధనేతర సిబ్బంది సమక్షంలో వెంగళరావు నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గండిపాలెం, వెంగళరావు నగర్ ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ యువత విద్యతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకుని సేవా భావాన్ని అలవర్చుకుని మంచి నడవడికతో, క్రమశిక్షణతో మెలిగి వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి కూడా తమ వంతు కృషి చేయాలని సందేశం ఇచ్చారు. తదుపరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ డాక్ట్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా పథక స్వచ్ఛంద సేవకులు గండిపాలెం, వెంగళరావు నగర్ గ్రామాలలో ఒక వారం రోజుల పాటు, పచ్చదనం- పరిశుభ్రత, పాఠశాలలో ప్రహరి గోడ, ప్రవేశద్వారానికి సున్నం కొట్టడం, ఆరోగ్య శిబిరం, పశువైద్య శిబిరం, రక్తదాన శిబిరం, నెల్లూరు కావలి వ్యవసాయ పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ, పసుపాలన శాఖ అధికారులతో రైతు సదస్సు మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు హసీనా, మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్, పశు వైద్య అధికారి రాఘవేంద్ర, సామాజిక ఆరోగ్య అధికారిణి మెర్సీ ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు డాక్టర్ ఏవీఎస్ దుర్గా ప్రసాద్, డాక్టర్ పి.లావణ్య కుమారి, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, కళాశాల పరిపాలన అధికారిణి కుమారి, ఎం.కమల, డాక్టర్ పి.శోభారాణి, డాక్టర్ బి.క్రాంతి కుమారి, డాక్టర్ జి.నాగ హరీష్, డాక్టర్ జే.సందీప్ కుమార్ పాల్గొన్నారు. జాతీయ సేవా శిబిరం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సేవకులు గండిపాలెం, వెంగళరావు నగర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలలో ప్లాస్టిక్ చెత్తను, కలుపును తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ విధంగా 4వ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## శ్రీనిత్య పుట్టినరోజు సందర్బంగా అన్న క్యాంటిన్‌నందు అన్నదానం



**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :** సీనియర్ టిడిపి నాయకులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనమ రాలు మన్యవశ్రీ నిత్య చౌదరి పుట్టినరోజు వేడుకలు కావలి పట్టణంలో శురకవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అన్న క్యాంటిన్‌లో పేదలకు ఉదయం టిఫన్, మద్యాహ్నం భజనం, రాత్రి భజనం 800మందికి ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది. మనవ రవిచంద్ర మాట్లాడుతూ అమెరికా డల్లాస్‌లో ఉంటున్న మనవరాలు శ్రీనిత్యచౌదరి జన్మదినోత్సవం సందర్బంగా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మన్నవ రవిచంద్ర అభిమానులు పాల్గొన్నారు.

## సర్వాయంపాలెం పాఠశాలలో పూలే వర్థంతి కార్యక్రమం

**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :**



మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన మహత్మ జ్యోతిరావుపూలే వర్థంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కులవిక్షత ఎక్కువగా ఉండేదని, దళితులకు, మహిళలకు చదవుకునే అవకాశం ఉండేది కాదన్నారు.మొట్టమొదటగా బాలికల పాఠశాల ప్రారంభించిన ఘనంగా ఆయకే దక్కుతుందన్నారు. పేదల కార్మికులు,రైతుల హక్కుల కోసం సత్యశోధన సమాజ్ అనే సంస్థను స్థాపించారని వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి కులవ్యవస్థ నిర్మూలించడానికి ఆయన ఎన్నో రకాల పోరాటాలుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :**



మహాత్మజ్యోతిరావు పూలేని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అశయాలను కొనసాగిస్తూ అడుగుజాడల్లో పయనించాలని కావలి పట్టణ టిడిపి నాయకులు తెలిపారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మహత్మ జ్యోతిరావుపూలే 135వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సూచనలతో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాగుంట పార్వతమ్మ ట్రంక్‌రోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, పల్లపు మోహన్, కోట రమేష్, ఉప్పల శ్రీనివాసులు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి గ్యారేజ్ కార్మికుల కృషి అభినందనీయం



**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :** స్త్రీ శక్తి పథకం విజయవంతం అవడంలో ఆ ర్టీసి గ్యారేజ్ కార్మికుల కృషి అభినంద`నీ యమని ఏపిఎస్ ఆర్టీసి నెల్లూరు జోన్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొ న్నారు. కావలి డిపో గ్యారేజ్‌ను సన్న పురెడ్డి సురేష్‌రెడ్డి శుక్రవారం సందర్శిం చి గ్యారేజ్ శుభ్రత నిర్వహణపై పలు సూచనలు చేవారు. గ్యారేజ్‌లో పనిచే`స్తున్న సీనియర్ మెకానికల్ సిబ్బందిని, ఒప్పందపు కార్మికులను సత్కరించారు. గతంలో 65శాతం ఉన్న అక్యూపెషన్ రేషియో 100శాతంకు పైగా పెరిగిందని తెలిపారు. బస్టాండు, గ్యారేజ్‌లను శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది పనితీరును మరువజాలదని తెలిపారు. అసిస్టెంట్ ఇంజనీర్ బి.మల్లికార్జున అసిస్టెంట్ మేనేజర్ ఎం.కల్పన,ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రక్తపూతల సేకరణ కార్యక్రమం

**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :**



ఫైలేరియా వ్యాధి నివారణకార్యక్రమంలో భాగంగా బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విఎన్ఆర్‌పేట రెండవ సచివాలయంలో శుక్రవారం రక్తపూతల తీయు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా నెల్లూరుజిల్లాలో జరుగుతు న్నటువంటి రాత్రిపూట రక్త పూతల తీఉ కార్యక్రమంను నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడు తూ జిల్లాలో 20ఏళ్ళకు పైబడిన వారికి బోధవ్యాధి నివారణ కార్యక్రమం కింద రక్తపూతల సేకరణ జరుగుతుందన్నారు. ఆయా ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకొని సహకరించాల్సిందిగా తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి సబ్ యూనిట్ అధికారి లక్ష్మీ నర్సయ్య పాపారావు, హెల్త్ సెక్రటరీ రమాదేవి, ఆశా కార్యకర్తలు పద్మ, పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళి



**నెల్లూరు రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త** మహాత్మ జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, మాజీ మంత్రి ఉమ్మడి ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే వంటి మహనీయులు మహిళల అభ్యున్నతి, వెనుకబడిన వర్గాల పురోగతికై జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. వారి ఆశయాలను నిలబెట్టేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ప్రస్తుతం ఆశయాల ఆచరణకు కట్టుబడి పని చేస్తున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు పూలే గారి భావజాలానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. కాకాణి పూజిత మాట్లాడుతూ దేశానికి మొదటి మహిళా అధ్యాపకురాలని అందించిన మహాత్మపూలే దంపతులు సామాజిక సమానత్వానికి నాంది పలికారన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగడం లేదని, పూలే గారి ఆశయాలను నిజంగా ఆచరించిన నాయకుడు జగనన్న మాత్రమేనని అన్నారు. మహిళా సాధికారితకు జగనన్న చేసిన కృషి విశేషమని, ఆయన తిరిగి ముఖ్యమంత్రి కావాలనే అభిలాష ప్రజలలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా మహాత్మజ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులర్పించింది.

## స్క్రబ్ టైఫస్ అనే ఈ పురుగుతో ప్రమాదం

నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త –వైద్యం నల్లి తరహాలో ఉండే స్క్రబ్ టైఫస్ అనే ఈ పురుగుతో తీవ్ర అనారోగ్యం సంభవించే అవకాశం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ పురుగు కుట్టడం ద్వారా మనిషి కోమా లోకి కూడా వెళ్లే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నారు. ఇది ఓరియాంటియా సట్సుగముషి అనే బ్యాక్టీరియా ఊపం. ఈ పురుగు కుడితే చర్మంపై దద్దుర్లు ఏర్పడి వారం తర్వాత జ్వరం, జలుబు, వణుకు, నీరసం, ఊపిరి తిత్తుల సమస్యలు కనిపిస్తాయి. సకాలంలో వైద్యులను సంప్రదించకుంటే వ్యాధి తీవ్రమై ప్లేట్లెట్స్ కూడా పడిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. మెదడు తీవ్ర శ్వాస సంబంధిత సమస్యలు, వెనునముక ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని వైద్యులు సూచించారు. రాష్ట్రంలో అక్కడక్కడ స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పురుగుతో జర జాగ్రత్త.



## పొదలకూరులో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం

**పొదలకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** పొదలకూరులో శుక్రవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నెల్లూరు డీఈవో బాలాజీ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు క్రీడాకారులచే క్రీడా వందనం స్వీకరించారు. అనంతరం జ్యోతిని వెలిగించారు.



కృష్ణ, పశ్చిమగోదావరి బాలుర జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. అండర్ 17 విభాగంలో బాల బాలికలకు జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు.క్రీడాకారులందరికి పోటీల నిర్వాహకులు భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. రెండు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఈ జట్టు డిసెంబర్ మూడవ వారంలో కటక్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర పర్యవేక్షకులు షేక్ మహబూబ్ బాషా, పొదలకూరు పిఎసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పొదలకూరు ఎంఈఓలు రేణుక, శోభనాద్రి, బాలుర, బాలికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సురేష్, శైలజ, ఎస్‌జిఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి బివి రమణయ్య, అడ్మిన్ సెక్రటరీ ఎం దేవిక, జిల్లా పీఈటి అసోసియేషన్ అధ్యక్షులు వాసు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ పోటీల ఏర్పాట్లను టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతురాజు రమేష్ పర్యవేక్షిస్తున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తోటపల్లి గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని ఎన్‌డిఆర్ అభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం టీపీ గూడూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ శిబిరానికి హాజరై



రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, కంటి సంబంధిత సమస్యలు సహా వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను పొందారు. శిబిరంలో వైద్యులు గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన నీటి వినియోగం, పౌష్టికాహారపు అలవాట్లను వివరించారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఈ శిబిరం ద్వారా ఎంతో మేలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు వీ.ఎస్. కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారిణి పి.ఎస్. విజయమ్మ, ఉపాధ్యాయులు బాపనయ్య, నిరంజన్ రావు, బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శిబిర నిర్వహణలో చురుకుగా పాల్గొని గ్రామస్థులకు సేవలు అందించారు. శిబిరానికి గ్రామస్తులు మంచి స్పందన తెలియజేస్తూ, ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## ప్రతిపక్షంలో ఉన్నా.. చిల్లకూరు సుధీర్ రెడ్డే కింగ్!



**తోటపల్లి గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని పొట్లపూడి రాజకీయాల్లో ఓ సామెత నిజమైపోయింది అధికారమే అన్నా, ఆదరణే మిన్న. అధికారంలో లేకున్నా, ప్రజల్లో ఉన్న ఆదరణతో ప్రతిపక్ష నాయకుడు, మాజీ డైరీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి రాజకీయ చాణిక్యుడిగా నిలుస్తున్నారని గ్రామస్థులు చెప్పున్నారు. స్థానిక రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ బలహీనపడుతుండగా.. అదనంగా పార్టీలో నాయకులకు పొత్తులు కుదరకపోవడం, మూడు దిక్కులుగా విడిపోయి ఒక్కరికొకరు పొంతన లేకపోవడం, ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం, ఉపాధి హామీ నిధుల్లో గోల్మాల్ జరుగుతుందనే ఆరోపణలు వంటివి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెంచాయని గ్రామస్తులు తెలియజేశారు. అధికారంలో ఉన్నా పక్కా బలం లేక, ప్రజల్లో చోటు కోల్పోయిన టిడిపి నేతలు ఇబ్బందుల్లో ఉన్న వేళ.. ప్రతిపక్షంలో ఉన్న చిల్లకూరు సుధీర్ రెడ్డి గ్రామంలో`పెద్ద దిక్కు.. పెద్దరికమే విలువైనది అన్నట్లుగా నిలిచారని చెప్పుకుంటున్నారు. పొట్లపూడిలో ఏ చిన్న సమస్య వచ్చినా విద్యుత్, రోడ్డు, తాగునీరు, ఉపాధి వెంటనే స్పందించేది ఒకే ఒక్క నాయకుడు.. అదీ సుధీర్ రెడ్డే అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తాను అధికారంలో లేనప్పటికీ, తన మాట, తన పనితీరు, తన దూకుడు ప్రజలకు చెయ్యూత.. ఇవన్నీ కలిపిఆయనను మంచి రోజుల్ని గుర్తు చేసే నాయకుడుగా మార్చేశాయి. ఎవరైతే పని చేస్తారో వారినే మన నాయకుడంటారు అని పొగిడేస్తున్నారు గ్రామస్తులు.

## ఇల్లు మంజూరు దరఖాస్తులకు 30వ తేదీ చివరి తేదీ

**తోటపల్లి గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కొత్త గృహాల మంజూరు కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తోందని నీటి సంఘ అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. ఈనెల 30వ తేదీ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ అని గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం నూతన గృహాల మంజూరుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. గృహరహిత పేదల కోసం రూ. 2,50,000 వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని



వివరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గృహం లేని బడుగు, బలహీన వర్గాల ప్రజలు స్థానిక సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులు తదితర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులను సంప్రదించి నవంబర్ 30లోపు దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి పేదవారికి ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని బాబు నాయుడు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, అలాగే ఈదురు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని గృహ కలను నిజం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## తత్వవేత్త,సంఘ సంస్కర్త మహాత్మజ్యోతిరావు పూలే

**కావలి, నవంబర్ 28, ప్రభాతవార్త:**



డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్థంతి సందర్భంగా శుక్రవారం విశ్వోదయ బా లుర ఉన్నత పాఠశాల నందు పూలే సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ రామ్ సెం టర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి మాట్లా డారు బడుగు,బలహీ నవర్గాల మహి ళలకు విద్య అవసరమని ముందుగానే గ్రహించి,కృషి చేశారని, సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు సత్యశోధక్ సమాజ్ అనే సంఘాన్ని స్థాపించిన మానవతా సంపన్నుడు మహాత్మజ్యోతి రావు పూలే అని కొనియాడారు. డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి మాట్లాడారు సామాజిక తత్వ వేత్త, సంఘసంస్కర్త, ఉద్యమకారుడు, జ్యోతీబా పూలే వితంతు పునర్వివాహాలు జరిపించారని, మూఢ నమ్మకాల నిర్మూలన, కులవివక్ష , బాల్య వివాహాలు నిర్మూలన కోసం కృషి చేసిన పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ చౌదరి మాట్లాడారు నిమ్నవర్గాల విద్య కోసం,స్త్రీ విద్య కోసం కృషి చేశారని, మహిళల, అనాథ శిశువుల కోసం సేవా సాదనాలు నెలకొల్పిన మహనీయుడు మహాత్మాజ్యోతిరావుపూలే అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మ య్య, షరీఫ్, కళ్యాణి, శ్రీనివాసులరెడ్డి, శ్రీహరి, శివకుమార్ రెడ్డి, రమేష్, రమణయ్య,జగన్నాధం విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశము...

**కావలి, నవంబర్ 28, ప్రభాతవార్త:** కావలి మండల సాధారణ సర్వసభ్య సమావేశము శుక్రవారం కావలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరము నందు మండల అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మండలంలోని పలు శాఖలలో




జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి అధికారులను తెలియజేయమని కోరడం జరిగింది.మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో చేస్తున్న చేయబోతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు,అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. ఎంపీటీసీలు, సర్పంచులు వారి గ్రామాల పరిధిలోని పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది సంబంధిత అధికారులు వారికి సమాధానం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఆలూరు కొండమ్మ మాట్లాడారు సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్రటరీలు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎంపీడీఓ



**బిట్రగుంట నవంబర్ 28 ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పర్యావరణ పరిరక్షణ పచ్చదనం కార్యక్రమం లో భాగంగా 30 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** నిరక్షరాస్యులుగా ఉన్న వారు వారి వారి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండల విద్యాశాఖ అధికారి రహీమ్‌తో పలు విషయాలపై సమీక్షించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది అనే విషయాలను ఆరా తీశారు. అదేవిధంగా ప్రభుత్వం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేపట్టేలా దృష్టి పెట్టిన అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## పాల దిగుబడి పెంచేలా దృష్టి పెట్టాలి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** పాడి రైతులు పాల దిగుబడిని ఘననీయంగా పెంచేలా తగు చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో 50 శాతం సబ్సిడీతో రైతులకు పశువుల మేత అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల ఉద్యోగులు శివకుమార్, దిలీప్, జయపాల్, తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్ను వసూలు ఆన్‌లైన్ పద్ధతిలోనే



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీకి చెల్లించాల్సిన అన్ని పన్నులు ఆన్‌లైన్‌లోనే వసూలు చేసేలా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన మం డలం లోని అన్ని పంచాయతీలకు సంబంధించిన బిల్ కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీకి చెల్లించే పన్నులు దుర్వినియోగం కాకుండా నేరుగా పంచాయతీకి చెందే విధంగా ఆన్‌లైన్‌లో ఇంటి పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయతీ సంబంధిత గృహస్తునికి యాప్ అందజేయడం జరుగుతుందని , ఆ యాప్‌లో పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులు చెల్లించాలన్నారు. దీనిపై బిల్ కలెక్టర్లు పన్నుదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతానికి మండలంలో అన్ని పంచాయతీలకు సంబంధించి 4.60 కోట్లు ఇంటి పన్నులు బకాయిలు ఉన్నాయని, వాటిని వసూలు చేసేలా బిల్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## టీడీపీ జిల్లా కార్యాలయంలో పూలే వర్ధంతి కార్యక్రమం



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం :** మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరిం చుకొని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం పూలే చేసిన సేవలు నేటికి మార్గదర్శ కంగాని లుస్తున్నాయని అన్నారు. విద్యా హక్కు, మహిళా సాధికారిత కోసం పూలే ప్రారంభించిన ఉద్యమాలు దేశానికి కొత్త చైతన్యం ఇచ్చాయని గుర్తు చేశారు. యువత పూలే సిద్ధాంతాలను తెలుసుకుని సమాజంలో సమానత్వం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండూరు పాల్శెట్టి, నన్నేసాహెబ్, పముజుల ప్రదీప్, ఉప్పు భాస్కర్, ఉప్పు కృష్ణ, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలాల బదలాయింపును ఆపండి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** రాపూరు, కలువాయి, సైదాపురం మండ లాలను తిరుపతి జిల్లాకు మారిస్తే జల వివాదాలు తప్పవని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తెలుగు గంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వర శర్మకు జల వివాదాల సమస్య రాకుండా కాపాడేలా వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోని ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. మండలాల బదలాయింపుతో కండలేరు డ్యామ్, సోమశిల డ్యాం నీటి పంపకాల విషయంలో వివాదాలకు తావు ఏర్పడుతుందని వివరించారు. కేవలం తిరుపతి జిల్లా ప్రయోజనాల కోసమే ఈ మూడు మండలాలను విడగొట్టనున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కండలేరు ముంపు నిరుద్యోగుల ఉద్యోగాల కల్పన, రైతుల విశిష్ట ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి తీసుకున్న అసంబద్ధ నిర్ణయాన్ని రద్దు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

## 2.0 మరింత వేగవంతం కావాలి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించి అర్హత కలిగిన వారందరికీ ఇంటి స్థలాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని , దీనికి సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ 30వ తేదిలోగా పూర్తిచేసేలా సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సర్వేయర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్‌తో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియ మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిలో జరుగుతున్న ప్రమాదాల్లో అధిక శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలు కేవలం హెల్మెట్ లేని కారణంగానే మృతుల సంఖ్య ఎక్కువవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రహదారిలో ప్రయాణించి ప్రమాదాల నివారణకు తమవంతుగా సహకరించాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు చేపడుతుంటే అటువంటి సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## లెవలింగ్ పనులకు శ్రీకారం



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా మైదానం వర్షం వచ్చినప్పుడల్లా నీరు నిలిచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి ఇతర ఉపాధ్యాయులను తీసుకెళ్లి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఇటీ వల వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం నిశితంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత ఇంజ నీరింగ్ అధికారులకు లెవలింగ్‌కు సంబంధించి అంచనాలు వేయాలని సూచనలిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ సూచనల మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్ వచ్చి ఈ లెవలింగ్‌కు సంబంధించిన అంచనాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి నిరక్ష్యం గా వహిస్తేచర్యలు తప్పవు సూపర్వైజర్లకు పిడి ఆదేశాలు

వార్తకు స్పందన



**కోవూరు నవంబర్ 28 ప్రభాతవార్త :** కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల వార్త దినపత్రికలో సెలవు పెట్టిన జీతాలు. విదేశాలకు వెళ్లిన జీతాలు అనే శీర్షికన ప్రచురితమైనపలు కథనాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ హేన సుజన్ స్పందించారు ఈ మేరకు శుక్రవారం ఆమె కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి వచ్చి సూపర్వైజర్లకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు కూడా పలు సూచనలు చేశారు బాధ్యతగా ఎవరికి కేటాయించిన విధులు వారు చేపట్టాలని వీటిలో నిరక్ష ్యంల్లో వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా విదేశాలకు వెళ్లిన జీతాలు అనే విషయమై దీనిపై కూడా పూర్తిస్థాయిలో పరిశీలన చేపడతామన్నారు రాజుపాలెం సెక్టర్ లో ఒక అంగనవాడి టీచర్ మూడు నెలలుగా విధులకు దుమ్మా కొట్టిన విషయమై స్పందిస్తూ దీనిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందన్నారు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం మంచి పద్ధతి కాదని బాధ్యతగా ఎవరు కేటాయించిన విధులు వారు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోవూరు ఐ సి డి ఎస్ సి డి పి ఓ శారద తదితరులు ఉన్నారు .

## గ్రామంలో అందరం ఐక్యంగా ఉండి అభివృద్ధిని సాధిద్దాం



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్దిని దృష్టిలో పెట్టుకుని, పార్టీతో కలిసి పని చేసి రానున్న పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు పముజుల దశరధ రామ య్య పేర్కొన్నారు. శుక్రవారం సౌత్ మోపూరు గ్రామంలో సీపీఐ పార్టీ నేత కనుపూరి రమణయ్య అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరధ రామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చా రు. రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సీపీఐ విజయం దిశగా, గ్రామ సమస్యల పరిష్కా రం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ చల్లా నరసయ్య మాటాడుతూ ఇప్పటికే సీపీఐ పార్టీ సారథ్యంలో గ్రామంలో హైస్కూల్, జూనియర్ కళాశాల పశువైద్యశాల, ప్రజా వైద్యశాల సాధించామన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసి నియోజకవర్గంలోనే నంబర్ వన్ గ్రామంగా నిలిచామంటే దానికి సీపీఐ పాలనే నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం పార్టీ సహాయ కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ సీపీఐ పంచాయతీ ఎన్నికలలో పోటీకి సిద్ధమయ్యే విధంగా కార్యచరణ చేపట్టి గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నేతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పముజుల హరి, రైతు సంఘం జిల్లా సమితి కార్యదర్శి రాజగోపాల్, సౌత్ మోపూర్ గ్రామ శాఖ కార్యదర్శి శ్రీరా ములు, మాజీ సర్పంచ్ పముజుల వనజాక్షమ్మ, పెంచల మ్మ, కందే శివప్రసాద్, మన్నెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవికి ప్రజాభిప్రాయ సేకరణ



**వింజమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ తమిళనాడు రాష్ట్రం వేల్చేరి ఎమ్మెల్యే, నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పరిశీలకులు మౌలాల ముఖ్య అతిథిగా వింజమూరుకు విచ్చేశారు. స్థానిక గోనుగుంట రామయ్యశెట్టి కళ్యాణ మండపంలో ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థ గత నిర్మాణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పార్టీ కార్యక్రమానికి విచ్చేసిన నేతలతో మహిళా మణులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతి జిల్లా నూతన అధ్యక్షులను ప్రజాభిప్రాయం మేరకు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. దాంతో పార్టీ పటిష్టంగా ముందుకు నడిపించే నాయకుడుని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల గ్రామాల కమిటీ అధ్యక్షులు విచ్చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాల్సి న సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. అనంతరం మండలాల వారీగా నేతలను నేతల ప్రజాభిప్రాయాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జగదీష్‌రెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు కోఆర్డినేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ప్రసన్న పరామర్శ



**కోవూరు నవంబర్ 28 ప్రభాతవార్త :** వైసీపీ శాసనమండలి సభ్యులు గూడూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేరిగ మురళి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చా రు ఈ మేరకు ఆయనను శుక్రవారం మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ సీనియర్ నాయ కులు క లువబాల శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## జాతియ సేవా పథకంలో ముళ్ళ చెట్ల తొలగింపు



**మల్లమ్మగుంట (రాపూరు), నవంబరు 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధి లోని మల్లమ్మగుంటలో శుక్రవారం జాతియ సేవా పథకంలో బాగంగా రాపూరులోని సి.వి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కాలనీ లోని ముళ్ళ చెట్లను తొలగించారు. ప్రిన్స్‌పాల్ క్రిష్ణవేణి విద్యార్థులు జాతియ సేవా పథకం కింద చేస్తున్న ముళ్ళ చెట్ల తొలగింపును పరిశీలించి, అక్కడి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లమ్మగుంట వాసులు మాట్లాడుతూ జాతియ సేవా పథకంలో బాగంగా విద్యార్థులు చక్కగా బస్ షెల్టర్, రామలయం, అంగన్‌వాడీ, పాఠశాల ప్రాంతలతో పాటు కాలనీలో కూడా చెత్తను తొలగించి శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఆఫీసర్ జి. సాయికిరణ్, ఆధ్యాపకులు సరిత, సుధాకర్, గౌస్, పెంచలయ్య, క్రిష్ణ, రమాదేవి, పర్వీన్, రామలింగయ్య, కాలేషా, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మిట్టపల్లి(రాపూరు), నవంబరు28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు . శుక్రవారం రాపూరు మండలంలోని వెపినాపి పంచాయితీ పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా నీకోసం కార్యక్రమంలో పాల్గొని ప్రతి రైతు ఇంటికి వెల్లి కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కార్యక్రమాలను వివరించి ఇందుకు సంబందించిన కరపత్రాలను వారికి ఆందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతును రాజు చేసే దిశగా రైతులకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నియోజకవర్గంలోని రైతులకు ఎప్పుడు ఆందుబాటులో వుంటూ, వారికి కండలేరు జలాశయం ద్వారా సాగునీరు అందిస్తూ రైతులకు అండగా వుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాపూరు క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి సోమసుందర్, మార్కెటింగ్ సిబ్బంది మంజూర్ బాషా, దేవా పలువురు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే సందర్బంగా దుప్పట్లు పంపిణి



**మనుబోలు నవంబర్ 28 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అట్టడుగు వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని మనబోలు స్టేషన్‌హౌస్ ఆఫీసర్ ఎం శివరాకేష్ పేర్కున్నారు. మహాత్మా జ్యోతి బా పూలే 135వ వర్ధంతి సందర్భంగా మనుబోలు గ్రామంలోని పద్మావతి కళ్యాణ మండపంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిసి ఎస్‌సి, ఎస్‌టి,ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌ని సన్మానించిన సర్పంచ్ దంపతులు



**వింజమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లాజాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వింజమూరు సర్పంచ్ ఎం.సుజనా, ఎన్.రాయుడు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు వింజమూరు పంచాయతీకి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలరని కోరారు. పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌ఎం హమీద్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంగంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**సంగం నవంబర్ 28 ప్రభాతవార్త :** బడుగు ,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోరావు పూలే .శుక్రవారం ఎంపిడిఒ సమావేశ మందిరంలో ఆయన వర్ధంతి సందర్భంగా ఎంపిపి కంతాబత్తిన పద్మావతమ్మ,ఎంపిడిఒ షాలెట్ మరియు కార్యాలయం సిబ్బంది వారికి ఘనమైన నివాళులు అర్పించారు.

## కేకేగుంట గ్రామంలో 'రైతన్న -మీ కోసం'



**దగదర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త :** కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కేకేగుంట గ్రామంలో గ్రామ టీడీపీ ఇన్‌చార్జి అంబటి రమేష్ ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు నగళ్ళ సుధాకర్ అధ్యక్షతన రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవం పథకం ద్వారా లబ్ది పొందిన ప్రతి రైతు కుటుం బాన్ని, ప్రతి రైతును వ్యవసా యాది. కారులతో కలిసి ఇంటింటిని సందర్శించి రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల క్లస్టర్ ఇన్‌చార్జి జలదంకి శ్రీహరి నాయుడు మండల యూనిట్ ఇన్‌చార్జి మారుబోయిన వేణుగోపాల్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎందోటి తిరుపతి, సున్నబట్టి గ్రామ టీడీపీ నాయకులు దొడ్ల దయాకర్, వల్లేపు మల్లి, వల్లేపు ర్యాంసాద్, వ్యవసాయాధికారులు, సచివాలయ అధికారులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు




**చేజర్ల నవంబర్ 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల ప్రకారం చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలో శనివారం ప్రభుత్వ ఉపాధ్యా యు లకు ఆటల పోటీలు నిర్వహి స్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10.30 నిమిషాలకు పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## చేజర్లలలో బేటి బచావో బేటి పడావో

**చేజర్ల నవంబర్ 28ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిషోర్ బాలికలకు బేటి బచావో బేటి బడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ సునీలత ఈకార్యక్రమానికి హాజరై అనంతరం ఆమె మాట్లాడుతు బాలికలకు విద్య గురించి అవగాహన కలిగించారు. విద్యలేకపోతే నేటి సమాజంలో గౌరవం ఉండదని తెలియజేశారు. బాలికలు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాలికల సమస్యలు ఎదురైనప్పుడు ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. అందుకు సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ కిషోర్ బాలికలకు తెలియజేశారు. అనంతరం చేజర్ల మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలందరికి ప్రీస్కూల్ పిల్లలకు ఆట వస్తువులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం.పద్మ అంగన్‌వాడీ కార్యకర్తలు,పాఠశాల సిబ్బంది,పాల్గోన్నారు.

## నవోదయ విద్యాలయంలో మోడల్ యూత్ గ్రామసభ




**మర్రిపాడు, నవంబరు 28 ప్రభాతవార్త :** మర్రి పాడు మండలం కృష్ణాపురం జవహం నవో దయ విద్యాలయంలో శుక్రవారం నవోదయ ప్రాంతీయ కార్యాలయం హైదరా బాద్ వారి సూచనమేరకు మోడల్ యూత్ గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పంచాయతీరాజ్ శాఖ అధికారి ప్రసాద్, పంచా యతీ సర్పంచ్ హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతప్రభుత్వంనేటి విద్యార్థి యువతలో గ్రామ సభలు వాటి నిర్వహణ వాటి లక్ష్యాలు గ్రామాల్లో ఉండే సమస్యలు వాటి పరిష్కార మార్గాలను గురించి అవగాహన కలిగిస్తూ గ్రామాల అభివృద్ధి స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపుతూ ఈకార్యక్రమాలను నిర్వహించామన్నారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ గ్రామసభ విద్యార్థులను ఎంపిక చేసి రీజనల్ స్థాయిలో జరిగే గ్రామసభలకు సెలెక్ట్ చేస్తారన్నారు. ఈనాటి ఈ గ్రామసభ కార్యక్రమంలో సర్పంచ్ గా చైతన్య , సెక్రటరీగా రోషిణి, విఆర్ఒగా మోహన్, గ్రామస భ్యులుగా యజనేష,8,9 తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.సోషల్ స్టడీస్ ఉపాధ్యా యులైన మాధవరావు, సోనియాదేవి నిర్వహణలో ఈకార్యక్రమం జరిగింది. విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ సి. హెచ్.రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో రైతన్న మీకోసం



**మర్రిపాడు,నవంబరు28ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని భీమవరం , నెర్దనం పాడు గ్రామాల్లో శుక్రవారం వ్యవసా యాధికా రులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మ కూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు హాజరై ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతుల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముందుకు తీసుకెళుతుందన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో అన్నదాత సుఖీభవ ను రైతుల ఖాతాల్లో జమచేసిందన్నారు. కొందరి రైతుల ఖాతాల్లో జమ కాకపోతే సంబంధిత వ్యవసాయాధికారులను కలిసి నివేదికలు సమర్పించాలన్నారు. యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈఅన్నదాత సుఖీభవ పథకంతోపాటు కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ను కూడా రైతుల ఖాతాల్లో జమచేసిందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యవసాయాధికారులను కలిసి సాగుచేసే పంటలపై అవగాహన తెచ్చుకొనిముందుకునడవాలన్నారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, మాజీమండల కన్వీనర్ శాఖమూరి నారాయణ, భీమవరం సొసైటీ అధ్యక్షుడు ఎర్రమల చెన్నారెడ్డి , మాజీ మండల ఉపాధ్యక్షుడు కొనంకి శ్రీనివాసులునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, టిడిపి నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి ఎన్.కవిత, ఎఇఒ వెంకటేశ్వర్లు, సొసైటీ సిఇఒ మల్లిఖార్జునరెడినడ, టిడిపి నాయకులు, కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

## చదరంగం మెదడుకు మంచి పదును అందిస్తుంది

### - అంతర్ కళాశాలల చెస్ పోటీలకు ఎంపికలు





**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** చదరంగం క్రీడ ద్వారా మెదడు మరింత పదును పదుతుందని జేఎన్‌టీయూ విశ్వ విద్యాలయ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్‌టి. నారాయణ రెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని అనుబంధ కళాశాలల చెస్ పోటీలకు సంబంధించి ఎం పిక లు నిర్వహించారు. ఈ పోటీల్లో వివి ధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 100 జట్లు పాల్గొన్నాయి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడ అనేది పురాతన కాలం నుంచి రాజులు, చక్రవర్తులు ఆడే ప్రతి ష్టాత్మక క్రీడ అన్నారు. ఈ క్రీడ 15వ శతాబ్దం నుంచి భారతదేశంలో ప్రముఖ స్థానం ఆక్రమించిందన్నారు. ప్రాచీనకాలంలో అనేకమంది రాజులు , చక్రవర్తులు చదరంగం క్రీడ ద్వారా తమ యుద్ధ వ్యూహాలకు పదును పెట్టేవార న్నా రు. ఈ చదరంగం క్రీడ ఆడడం ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా విధానం అభివృద్ధి చెందుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి చెస్ క్రీడను తమ జీవితాల్లో అంతర్గతంగా మార్చుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై. సుమన్ మా ట్లా డుతూ భారతీయ చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, డి. గుకేష్, ప్రజ్ఞానందన్ వంటి క్రీడాకారులు అం తర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో కొనసాగడం భారతదేశానికి గర్వకారణం అన్నారు. భారతీయ చెస్ క్రీడ దగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భారతదేశ కీర్తిప్రతిష్టతలను అంతర్జాతీయ స్థాయికి నిలపాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, కళాశాల విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పి. అశో క్‌కుమార్, సహాయక ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు. అనంతపురం పరిధిలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన 100 జట్లు ఈ ఎంపికలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ నారాయణరెడ్డి, చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై. సుమన్‌లను కళాశాల యాజమాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత



**సైదాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త** మండల పరిధిలోని కట్టుబడిపల్లి గ్రామానికి చెందిన వేముల మాధవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాధవి కలిచేడు గ్రామంలో ఉన్న భారతీయ స్టేట్ బ్యాంకు నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెల్లిస్తుండడంతో ఆ భీమాకు సంబంధించిన రెండు లక్షల నగదును మాధవి భర్త అయిన వేముల మధుకి బ్యాంకు మేనేజర్ రమేష్‌రెడ్డి, డిప్యూటీ బ్యాంకు మేనేజర్ సందీప్ శుక్రవారం చెక్కు అందించారు. బ్యాంకు సిబ్బంది ప్రసాద్, విష్ణువర్ధన్, శివకృష్ణ పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** ప్రజా విజ్ఞప్తుల దినంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకుని వారి వివరాలను సంబంధిత వీఆర్వో నిశితంగా పరిశీలించి అనంతరమే దానిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన కౌలు రైతులకు కౌలు కార్డులు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ నెల 30వ తేది లోగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి 2.0ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హత కలిగిన వారికి అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి వీఆర్వో తమకు కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, శ్రీనాథ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

## 'రైతన్న.. మీ కోసం'లో పంచసూత్రాలపై అవగాహన



**సైదాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుల కొంకు చేపట్టిన 'రైతన్న.. మీ కోసం' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామ రైతు సేవ కేంద్రం పరి ధిలో అగ్రికల్చర్ ఏడీఏ డి.శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం 'రైతన్న.. మీ కోసం' కార్యక్రమం నిర్వహించారు.ఏడీఏ శ్రీదేవి మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి వ్యవసాయ శాఖ బృందంతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సుమారు 15, 20 నిమిషాల పాటు ఉంటూ పంచ సూత్రాలపై రైతులతో చర్చించారు. ముఖ్యంగా పంచ సూత్రాలు అయినటువంటి డిమాండ్ అథారిటీ పంటలు, నీటి వినియోగం, అగ్రి టెక్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాలపై రైతులకు వివరించారు. అలాగే ఉద్యాన పంటలు, పశుసం వర్ధక శాఖకు సంబంధించిన వివిధ పథకాలు, వాటి రాయితీపై రైతులకు అవగాహనకల్పించారు. వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జయభారత్ హాస్పిటల్‌కు లక్ష రూపాయలు విరాళం



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** హైదరాబాద్ బెజవాడ శ్రీ కృష్ణ రెడ్డి సతీమణి సుభ లక్ష్మీ జన్మదినం సందర్భంగా జయభారత్ హాస్పిటల్‌లోని బెజవాడ రామచంద్ర రెడ్డి కంటి విభాగానికి లక్ష రూపాయలు విరాళంగా జయభారత్ హాస్పిటల్ చైర్మన్ పొన్నలూరు సీతారామిరెడ్డికి పంపగా వారు హాస్పిటల్ వైస్ చైర్మన్ బాలు సుబ్బారావుకి అందజేశారు. దాతలు కోరిక మేరకు ఈ విరాళాన్ని ఉచిత కంటి ఆపరేషన్స్ కొరకు ఉపయోగిస్తామని సీతారా మిరెడ్డి తెలిపారు. దీని ద్వారా వారి జన్మదిన సందర్భంగా 50 మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరే షన్స్ చేస్తామని తెలిపారు. గతంలో కూడా వారు కం టి విభాగానికి చేయూతనిచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా సుభలక్ష్మీకి జన్మదిన శుభాకాంక్షలు, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వైద్య,ఆరోగ్య శాఖలో తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్స్‌లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు యుటిఎఫ్ ఆఫీస్, అన్నమయ్య సర్కిల్ నందు ఏపీ హంస జిల్లా కార్యవర్గ సమావేశం సాయంత్రం 4 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తాలూకా వింజమూరు తాలూకా కావలి తాలూకా బుచ్చిరెడ్డిపాలెం తాలూకా కార్యవర్గాల్లో ఏర్పడిన ఖాళీల్లో కో ఆప్షన్ ద్వారా ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించడం జరిగింది, ఈ ఎలక్షన్ ప్రొసీజర్ ను జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కప్పా నారాయణరాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జలీల్ అహ్మద్ , జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ మజార్, సిటీ అధ్యక్షులు గౌస్ బాషా సిటీ సెక్రెటరీ మంజరి, రూరల్ తాలూకా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి సిటీ సెక్రెటరీ సుజాత, కోవూరు తాలూకా అధ్యక్షులు ఉమా ఎలక్షన్ ఆఫీసర్స్ గా వ్యవహరించి నిర్వహించారు. ఉదయగిరి తాలూకా ప్రెసిడెంట్ షేక్ గాజుల నౌషాద్ బాబు, తాలూకా సెక్రెటరీ షేక్ కాజా మొహిద్దీన్, మహిళా వింగ్ సెక్రెటరీ ఎం చంద్రావతి, వైస్ ప్రెసిడెంట్స్ షేక్ రబ్బానీ భాషా ఎం లావణ్య జాయింట్ సెక్రటరీలు జై శైలజ కె జయమ్మ, అదేవిధంగా వింజమూరు తాలూకా వైస్ ప్రెసిడెంట్స్ గా వి. ఝాన్సీ రాణి డి. శ్రీవిద్య మహిళా వింగ్ సెక్రెటరీ ఎం సుహాసిని జాయింట్ సెక్రటరీలు డి కృష్ణవేణి, పి. రమణమ్మ, మంజులవాణి బుచ్చిరెడ్డిపాలెం తాలూకా ఆరోగ్యమేరి ట్రెజరర్, సుకన్య వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీలు వాణి, అరుణ కావలి తాలూకా షేక్ నూర్ భాషా ట్రెజరర్, ఎస్ భార్గవి వైస్ ప్రెసిడెంట్ , పి.శాంత కుమారి జాయింట్ సెక్రెటరీ తదితరులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంను ఉద్దేశించి ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖలో తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్స్ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గౌరవ సుప్రీంకోర్టు తీర్పు తీర్పు ఇచ్చిన సందర్భంగా త్వరితగతిన వారిని విధుల్లో కి తీసుకోవాలని, తొలగించిన టైంలో మృతి చెందిన హెల్త్ అసిస్టెంట్ల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఎన్ఎంలకు పెంచిన యాప్లు తగ్గించాలని, 25 సంవత్సరాలు పైబడి సర్వీస్ చేసిన ఏఎన్ఎం లకు పదోన్నతులు లేని పరిస్థితి ఉందని, కొంతమంది పదోన్నతి లేకుండానే రిటైర్మెంట్ అవ్వడం జరుగుతుందని, పదోన్నతుల్లో జాప్యం జరగకుండా ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. బుచ్చి తాలూకా ప్రెసిడెంట్ సరస్వతి కావలి తాలూకా సెక్రెటరీ లక్ష్మి నరసయ్య పలు తాలూకాలు నాయకులు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

## బుచ్చి తాలూకా ఏపి ఎన్జీవోస్ ఎన్నికలు ఏకగ్రీవం



**బుచ్చి నవంబర్ 28 ప్రభాతవార్త** ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్ బుచ్చిరెడ్డి పా ళెం తాలూకా ఎన్నికల ఏకగ్రీవం అ య్యాయి. బుచ్చిరెడ్డిపాళెం మండల ప్ర జా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా 11 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకి ఒక్కొక్కరు చొప్పున 11 మంది మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల అధి కారిగా ఉద యగిరి తాలూకా అధ్యక్షులు షేక్.రియాజ్ సహాయ ఎన్నికల అధికారిగా, కె.సురేష్ ఎన్నికల పరి శీలకులుగా, ఏ.వి కృష్ణకుమార్ వ్యవహరించారు. బుచ్చిరెడ్డిపాలెం తాలూకా ఏపి ఎన్జీవోస్ అధ్యక్షులు షేక్. బషీర్ సహా అధ్యక్షులుగా బి.రామారావు,ఉపాధ్యాక్షులుగా వి.వి శివప్రసాద్, పి.రాధలక్ష్మీ,జి.ప్రవీణ్‌కుమార్‌లు ఎంపి కయ్యారు. కార్యదర్శిగా కె.రమణయ్య సంయుక్త కార్యదర్శులుగా ఏ.మంజులవాణి.డి .కామేశ్వరమ్మ, బి .శ్రీ నివాసులురెడ్డి, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎస్.రాజేశ్వరమ్మ, కోశాధికారిగా పి.శ్రీనివాసులు, ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణస్వీకారం చేయిం చి అభినందనలు తెలియజేశారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణం పరిశీలన ఎమ్మెల్యే , జేసీ



**వింజమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలోని నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ పనులను శాసనసభ్యులు కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. 65 లక్షల వ్య యంతో అన్నక్యాంటీన్ నిర్మాణాన్ని చేపట్టి తుది దశకు చేరుకున్నట్లు తెలియజేశారు. ఇంకా మిగిలి ఉన్న పనులను కాంట్రా క్టర్ ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని తెలియ జేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఈ అన్న క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ క్యాంటీన్ ఏర్పాటుతో వింజమూరు పరిసర ప్రాంతాల కార్మిక సోదరులకు పేద వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్నో పనుల మీద వింజమూరుకు వస్తుంటారని ఆకలి సమయంలో ఆకలి తీర్చేందుకు ఈ అన్నా క్యాంటీన్ అ న్నార్తిగా ఆదుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, తహసీల్దార్ హమీద్, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జంకృష్ణారెడ్డి, సర్పంచ్ వెంగళనా యుడు, కొండాపురంమండల కన్వీనర్‌పి.చంద్రబాబు, ఇతర నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## హరినాథపురంలో వేస్ట్ ప్రాసెసింగ్ కంపోస్టు ప్లాంట్



**నెల్లూరు కార్పోరేషన్,నవంబర్ 28 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వైఓ.నందన్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి నేతృత్వంలో స్థానిక రాంజీ నగర్, హరినాథపురం ప్రాంతంలో వేస్ట్ ప్రాసెసింగ్ కంపోస్టు ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొని రావడం జరిగింది.సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు ప్లాంట్ ఇన్‌చార్జ్ దారా సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :** వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడిడ ప్రతాప్‌కుమార్‌రెడ్డి త్వరగా కోలు కోవాలని పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకు మా ర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలుగో ళ్ళమ్మ ఆలయం వద్ద కలగోళ శాంభవిదేవికి పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రా మిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఇటీవల గుండెకు బైపాస్ సర్జరీ జరిగినందున ఆయన త్వరగా కోలుకొని ప్రజలవద్దకు రావాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపా ధ్యాక్షులు కనమర్లపూడి వెంకటరనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నఆంజనేయుల, జడ్పిటిసి సభ్యు లు జంపాని రాఘవులు, మాజీ ఏఎంసి చైర్మెన్ సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నేతలు పొనుగోటి అనూ రాధ, కుందుర్తి శ్రీనివాసులు, కనపర్తి రాజశేఖర్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, గు ర్రం వెంకటేశ్వర్లు, చెన్నయ్య, చందు, చైతన్య వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాజ్యోతి రావు పూలే 135వ వర్ధంతి వేడుకలు



**నెల్లూరు సిటీ, నవంబర్ 28, ప్రభాతవార్త** సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్య క్షులు వుల్లిపాయల శంకరయ్య విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పిం చారు. తదనంతరం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ పూలే దంప తులు వారి జీవతకాలమంతా బడుగు బలహీన వర్గాలను చైతన్య పరుస్తూ వారి అభివృద్ధి కోసం పాఠశాలలను స్థాపించుటలో బ్రిటీషు వారితో పోరాడి ఏర్పాటు చేయుట, స్త్రీ విద్య కోసం పూలే సతీమణి ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది స్త్రీలకు పాఠశాలను ఏర్పాటు చేయుట సతీ సహగమనం, శిరోముండన వంటి ఆచారాలను నిరోధించుటలో ఎంత కృషి చేశారు. ఇటువంటి మహనీయుని జీవిత చరిత్ర భారతదేశ వ్యాప్తంగా పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ పూలే భవనాలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల వారి వివాహ శుభకార్యక్రమాలకు ఉచితంగా ఇవ్వాలని కేంద్రరాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేసారు. వై.పెంచలయ్య, ఎస్. బంగారయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, డి. లీలామోహన్, కె. జయరామరాజు, ఓ. యాదవయ్య, కె.శేఖర్, ఐ. రమేష్ ఆచారి పాల్గొన్నారు.

## టిడ్కోగృహాల నందు కార్డన్‌సర్చ్ ఆపరేషన్



**కావలి,నవంబర్ 28 ప్రభాతవార్త :** సామాన్య ప్రజల్లో ధైర్యం నింపుతూ పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచడానికి జిల్లాలో అసాంఘీక కార్యకలాపాలు అడ్డుకటే లక్ష్యంగా కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మద్దూరుపాడులోని టిడ్కో గృహాల నందు శుక్రవారం కార్డన్‌అండ్ సర్చ్ అపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి డాక్టర్ అజిత్ వెంజెండ్ల అదేశాల మేరకు డిఎస్‌పి శ్రీధర్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ రాజేశ్వరావు పర్యవేక్షణలో కావలి సబ్ డివిజన్‌లోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది స్పెషల్‌పార్టీలతో కలపి సుమారు 75మందితో నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డులు సరిలేకుండా ఉన్న బైకుల 23స్వాధీనం చేసుకొన్నారు. డిఎస్‌పి శ్రీధర్ మాట్లాడుతూ నేర నియంత్రణ అసాంఘీక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీస్‌శాఖ నిర్వహించే కార్డన్‌అండ్‌సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతుసహకారాన్ని అందించాలని కోరారు. అనుమానస్పదంగా తిరుగుతుంటే 112, 100కు తెలియజేయాలనికోరారు. వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిఐ గిరిబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతికి జనసేన ఘన నివాళి



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభాతవార్త** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన నాయకులు కార్యకర్తలు గోమతి నగర్ జనసేన కార్యాలయం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, యువజనులుపాల్గొని పూలే విగ్రహానికి పూల మాలలు సమర్పించి తమ గౌరవాన్ని తెలియ జేశారు. పూలే సేవలను స్మరించుకున్న జనసేన నాయకులు ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యదవ్ మాట్లాడుతూ మహాత్మా పూలే కుల వివక్ష నిర్మూలన, అంటరానితనం నివారణ కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. మహిళా విద్యకు ఆయన ఇచ్చిన ప్రాముఖ్యతను, సమాజ పురోగతికి ఆయన వేసిన పునాది రాళ్లను ప్రస్తావించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో పూలే ఆశయాలు ప్రతిఫలిస్తాయని, కులాలను కలుపుకునే సామాజిక సౌహార్దం జనసేన ప్రస్థానానికి మూల స్తంభమని నాయకులు చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన ఆదర్శప్రాయ పోరాటం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ సామాజిక సమానత్వం పట్ల తన నిబద్ధతను మరోసారి వెల్లడిస్తూ, మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో ముందుకు సాగేందుకు తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించింది.గునుకుల కిషోర్, చంద్రశేఖర్ రెడ్డి, సుధా మాధవ్, గుర్రం కిషోర్, పెనేటి శ్రీకాంత్, పవన్ యాదవ్, వర్చాచలం రాజేష్, పప్పు సాయి, శ్రీను ముదిరాజ్, ప్రశాంత్, బాలు, కృష్ణ మోహన్ రెడ్డి, వర్షన్, నరహరి, చంటి, భరత్, ఆఫీసు ఇన్ ఛార్జ్ జమీర్ పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభాతవార్త** డిసెంబర్ 3 ప్రపంచ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శనివారం ఉదయం 9:00 గంటల నుండి నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహించబడునని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ అయూబ్ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని అందరూ విభిన్న ప్రతిభవంతులు, సంఘ నాయకులు, ప్రత్యేక పాఠశాల నిర్వహించు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో ఈ కార్యక్రమంలో పాల్గొనగలరని శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత పెర్నాటి రంగారెడ్డి డిమాండ్



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 28, ప్రభాతవార్త** జిల్లాల ఏర్పాటు ప్రిలిమినరీ గెజిట్ పై అభ్యంతర పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏఓ టీ. విజయ కుమార్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గూడూరు నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రజల మనోగతం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి స్థాయిలో హామీని విస్మరించడాన్ని గూడూరు ప్రజల జీర్ణించుకో లేకుండా ఉన్నారని రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు .గూడూరు వాసులు నెల్లూరు జిల్లా సంస్కృతి సాంప్రదాయాలు బంధాలు బాంధవ్యాలతో ముడిపడి ఉన్నారు. నెల్లూరు భాషలో ఉన్న యాసతో గూడూరు ప్రజలు మమైకమై వున్నారని జగన్ ప్రభుత్వం నెల్లూరు నుండి గూడూరు వేరుచేసి తప్పు చేసిందని అదే తప్పును చంద్రబాబునాయుడు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అభ్యంతర పత్రాన్ని ఏవోకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డి, సృజన, పద్మ, టి శ్రీనివాసులు, ఏవి సుబ్బయ్య, నారాయణ యాదవ్, బుధవరపు బాలాజీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో జ్యోతిరావుపూలే ఘన నివాళి



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా విద్యుత్ భవన్ నందు నివాళు లర్పించిన జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ బాల చంద్ర, ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం పోరాటాలు చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ని ఒక సందర్భంలో తన గురువుగా తెలపడం జరిగిందని తెలిపారు. మహిలల చదువుల కోసం వారు ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేయడం జరిగిందని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన త్యాగం, కృషి చరిత్రలో మరువలేనిదని తెలిపారు. పర్సనల్ ఆఫీసర్ సురేష్, స్టెనో మాధవి, సీనియర్ అసిస్టెంట్స్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్



**నెల్లూరు రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ప్రాంత ప్రజల అభ్యర్ధనలు, సమస్యలు, ఫిర్యాదులను ప్రత్యక్షంగా విని వెంటనే స్పందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొని ప్రజలతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటల వరకు ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్‌ను నిత్యకృత్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, క్లస్టర్ ఇన్‌చార్జిలైన జలదంకిసుధాకర్, సాబీర్‌ఖాన్, గంగాధర్, తదితరులుపాల్గొన్నారు. ప్రజల సమ స్యలను శ్రద్ధగా విని, వెంటనే పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే దిశానిర్ధేశం చేశారు.

## కల్లూరుపల్లిలో వ్యక్తి దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 28, ప్రభాతవార్త:** నగర్ శివాలలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం సాయంత్రం ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సేకరించిన సమాచారం మేరకు పెంచలయ్య(37) అనే వ్యక్తి కల్లూరుపల్లిలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల సమీపంలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడి ఒంటినిండా కత్తిపోట్లు ఉన్నాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. నెల్లూరు రూరల్ డిఎస్పి జి శ్రీనివాసరావు, సీఐ జి. వేణులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంబంధించి ఏమైనా ఇతరులతో గొడవలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# అందరూ తనలాగే దోపిడి చేస్తారనే భ్రమలో కాకాణి



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త - వైద్యం** కాకుటూరు శివాలయం విషయంలో కాకాణి వ్యాఖ్యలు అర్ధరహితం, దుర్మార్గం. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన శివాలయం కోసం 1980లో డబ్బుగుంట రమణయ్యకు ఒక దాత 48 సెంట్లు భూమి అప్పగించారు. గతంలో శివాలయం తూర్పు భాగంలో వ్యవసాయ పోలాలుండేవి.. శివాలయం దక్షిణం వైపున పొలాల్లోకి మట్టిబాట ఉండేది. కాలక్రమంలో వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారాయి. శివాలయానికి సంబంధించిన 9 సెంట్ల భూమిని జాతీయ రహదారి నిర్మాణం కోసం సేకరించారు. దానికి సంబంధించి ఇంకా ప్రభుత్వం పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలోనే దేవస్థానం దక్షిణం వైపున ఉన్న మట్టి బాటను సిమెంట్ రోడ్డుగా మార్చారు. ఆలయానికి సంబంధించి కూడా ఒక గేటు అటు వైపు ఏర్పాటు చేసుకున్నారు. గేటు ఏర్పాటు చేసే క్రమంలో ఐదు సెంట్ల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీసు కుని, తూర్పు వైపున 4 సెంట్లు దేవస్థానానికి ఇచ్చా రు. ఈ భూమితో దేవాదాయశాఖకు ఎలాంటి సం బంధం లేదు. ఒక్క సెంటు భూమిని కూడా క్రయ విక్రయాలు జరపలేదు. రోడ్డులో కలిసిన కొంత భూ మి విషయంలో గ్రామస్తులు, రైతులు, ఆలయ ని ర్వాహకులు చర్చించుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. గ్రామస్తులతో పాటు అందరి అవసరాల నిమిత్తం సిమెంట్ రోడ్డు నిర్మించినందుకు గాను దేవస్థానం అభివృద్ధి కోసం రూ.40 లక్షలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక కమిటీగా ఏర్పడి శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు పేరుతో బ్యాంకులో ఖాతా తీసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు. కానీ కాకాణి మాత్రం సోమిరెడ్డి శివాలయం భూములు అమ్మేసుకున్నాడని నోటికొచ్చినట్టు దు ర్మార్గంగా మాట్లాడుతున్నాడు. గతంలో విదేశాల్లో సోమిరెడ్డికి వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని, నకిలీ పత్రాలు చూపించి అడ్రస్ లేకుండా పరారయ్యాడు. ఇప్పుడేమో నెల్లూరులోని దేవాదాయ శాఖ కార్యా లయం ఎదురుగా అద్దె భజనలు చేయిస్తున్నాడు. శివాలయం భూమి విషయంలో అన్యాయం జరిగివుంటే కాకుటూరు వాసులు వెళ్లి నిరసన తెలిపారు. కానీ అక్కడభజన చేసింది కాకాణి డబ్బు లిచ్చి తీసుకెళ్లిన వారు. తన లాగే అందరూ బూ డిదలో, ఇసుకలో, పామాయిల్‌లో గ్రావెల్,క్వార్ట్జ్‌లోతినేస్తారని, భూ దోపిడి చేస్తారని, ప్రభుత్వభూ ములను హస్తగతం చేసుకుంటారని కుటుంబ సభ్యుల పేరుతోఅ నాక్రాంతం చేస్తారని భావిస్తున్నాడు, కానీ ఇక్కడు న్నది సోమిరెడ్డి తెలుగుదేశంకూటమి ప్రభుత్వం. కాకాణితో చెప్పించుకునే పరిస్థితి మా నాయకుడు లేరు.